సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి
- డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాస్

కొడిమ్యాల: దవాఖానలో రికార్డులను పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాస్

జగిత్యాల రూరల్, జూలై 13: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాస్ సూచించారు. జగిత్యాల అర్బన్ మండలం అంబారిపేట గ్రామంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామస్తులకు వివిధ పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాస్ మాట్లాడుతూ, ఇంటితో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎంవో సత్యనారాయణ, ఎస్ఈవో మురళి, హెచ్ఎస్‌లు శ్యాం, బెనర్జి, శ్రీనివాస్, ఫాహిమా తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రాల పరిశీలన

కొడిమ్యాల, జూలై 13: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు నాచుపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం, కొండాపూర్ సబ్ సెంటర్‌ను డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీనివాస్ సందర్శించారు. రికార్డుల నమోదును పరిశీలించారు. వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. సీహెచ్‌వో రాజశేఖర్, హెచ్ఈవో సాగర్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీల అమలుకు ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్
- లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

సీఎంఆర్ఎఫ్, కల్యాణలక్ష్మి చెక్కులు అందుకున్న లబ్ధిదారులతో ఎమ్మెల్యే సంజయ్ కుమార్

సారంగాపూర్, జూలై 13: ఆరు గ్యారెంటీల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని రైతువేదిక ఆవరణలో శనివారం ఆయన 10 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు, 47 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ రమేశ్, నాయకులు గుర్రాల రాజేందర్ రెడ్డి, మేడిపెల్లి మనోహర్ రెడ్డి, సొల్లు సురేందర్, జోగినిపెల్లి సుధాకర్ రావు, డిల్లీ రామారావు, కోల నర్సింహారెడ్డి, వెంకటరమణ రావు, ఏలూరి గంగారెడ్డి, ఉపేందర్, మహేశ్, మధుకుమార్, ఆర్ఐలు భాస్కర్ రావు, కృష్ణ, నాయకులు, లబ్ధిదారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల: అవార్డు అందుకుంటున్న నక్క రాజు

కోరుట్ల: అవార్డు అందుకుంటున్న భాస్కర్

జాతీయ సేవారత్న పురస్కారాలు ప్రదానం

జగిత్యాల/కోరుట్ల, జూలై 13: బుగ్గారం మండల కేంద్రానికి చెందిన ఆధ్యాత్మిక వేత్త నక్క రాజు, జిల్లాకు చెందిన సమాజసేవకురాలు, జానపదగేయ రచయిత, గాయకురాలు అంకారపు సునీత, కోరుట్ల పట్టణానికి చెందిన ప్రజాసంఘాల జేఏసీ, అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పేట భాస్కర్ జాతీయ స్ఫూర్తి సేవా రత్న అవార్డులు అందుకున్నారు. హైదరాబాద్‌లోని సరస్వతీ పరిషత్ ఆడిటోరియంలో శనివారం జరిగిన స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా (ఎస్జీవో) అవార్డుల ప్రదానోత్సవంలో సంస్థ చైర్మన్ లయన్ డాక్టర్ ఆకుల రమేశ్ చేతుల మీదుగా అవార్డులను ప్రదానం చేశారు. అవార్డు గ్రహీతలను జిల్లాకు చెందిన పలువురు అభినందించారు. అలాగే, నక్క రాజును, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు శ్రీధర్‌రావు అభినందించారు.

చెరువులో దూకి ఒకరి ఆత్మహత్య

జగిత్యాల రూరల్, జూలై 13: పట్టణంలోని అశోక్‌నగర్‌కు చెందిన ఏదుల కిశోర్(46) మండలంలోని మోతే గంగమ్మ చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు జగిత్యాల రూరల్ పోలీసులు తెలిపారు. వారి కథనం ప్రకారం.. కిశోర్ రూ. 5 లక్షలు అప్పు చేసి కిరాణా దుకాణం పెట్టుకున్నాడు. దుకాణం సక్రమంగా నడవక అప్పులు ఎక్కువ కావడంతో మనస్తాపానికి గురయ్యాడు. ఈ క్రమంలో కిశోర్ శుక్రవారం సాయంత్రం ఇంట్లోంచి బయటకు వెళ్లాడు. శనివారం గంగమ్మ చెరువులో మృతదేహం తేలింది. కిశోర్ భార్య భావన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

ఉరేసుకొని పారిశుధ్య కార్మికుడి మృతి

కొడిమ్యాల, జూలై 13: మండలంలోని నమిలకొండ గ్రామానికి చెందిన శాతరాజి సురేశ్ (39) శనివారం ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. హెడ్ కానిస్టేబుల్ అర్జ రాజు తెలిపిన వివరాల ప్రకారం.. సురేశ్ గ్రామ పంచాయతీ కార్మికుడిగా పని చేస్తున్నాడు. ఇద్దరు కొడుకులు కాగా, చిన్న కొడుకు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. సురేశ్ కూడా అనారోగ్యం బారిన పడడంతో చికిత్స కోసం అప్పులు చేశాడు. శుక్రవారం కుటుంబసభ్యులతో కలిసి అత్తగారింటికి వెళ్లాడు. శనివారం ఉదయం ఒక్కడే ఇంటికి వచ్చాడు. ఇంట్లో దూలానికి ఉరేసుకొని అత్మహత్య చేసుకున్నాడు. చుట్టుపక్కల వారు గమనించి కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు జరుపుతున్నట్లు హెడ్ కానిస్టేబుల్ రాజు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

జగిత్యాల రూరల్/కథలాపూర్, జూలై 13: జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ సబ్‌స్టేషన్ పరిధిలోని లక్ష్మీపూర్, జాబితాపూర్, ధర్మారం, తిమ్మాపూర్ గ్రామాలకు ఆదివారం ఉదయం 9.30 నుంచి 11.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు విద్యుత్ అధికారి సురేందర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కథలాపూర్ మండలంలోని అన్ని గ్రామాలతో పాటు బీమారం మండలం మన్నెగూడెం, దేశాయిపేట, గోవిందారం గ్రామాలకు ఉదయం 9 నుంచి 12 గంటల వరకు విద్యుత్ ఉండదని ఏఈ జమీల్‌పాషా తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

మున్నూరు కాపులకు అండగా ఉంటాం

- జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత

భూలక్ష్మికి నగదు అందజేస్తున్న జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత, సంఘం నాయకులు

జగిత్యాల, జూలై 13: అనారోగ్యం, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న మున్నూరు కాపు కులస్తులకు సంఘం తరఫున అండగా ఉంటామని జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ముత్యాల పోచమ్మ ఆలయంలో శనివారం ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జిల్లా మున్నూరుకాపు సంఘం, ప్రజ్ఞా మున్నూరుకాపు ఆధ్వర్యంలో స్థానిక 33వ వార్డులో సమిండ్ల భూలక్ష్మి అనారోగ్యంతో బాధపడుతుండగా ఆర్థిక సాయంతో పాటు బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా దావ వసంత మాట్లాడుతూ, బడుగు బలహీనర్గాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు వొడ్నాల రాజశేఖర్, ప్రజ్ఞ వండర్ కాపు యువజన సంఘం అధ్యక్షుడు గంగం (మెకానిక్) రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి పుప్పాల గంగాధర్, మున్నూరుకాపు సంఘం జిల్లా నాయకులు తంగెళ్ల రమేశ్, కొలగాని మధుసూదన్, లైశెట్టి వెంకట్, వరద శ్రీనివాస్, తీగల సూర్యప్రసాద్, అయ్యోరి సుధాకర్, వొడ్నాల రమేశ్, చిట్ల శ్రీనివాస్, జంగిలి చంద్రమౌళి, సమిండ్ల చిరంజీవి, దొనకంటి కిరణ్, నీలి ప్రతాప్, సర్వ దేవేందర్, మాసం రమేశ్, పిట్ట రాజన్న, గాండ్ల శంకర్, గుగ్గిలపు వెంకటి, చిట్ల రవీందర్, అనంతుల పోషాలు, గంగం రమేశ్, మున్నూరుకాపు కులబాంధవులు, తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ కార్యవర్గం

రాయికల్, జూలై 13: రాయికల్ లయన్స్ క్లబ్ 2024-25 సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మచ్చ శేఖర్, ప్రధాన కార్యదర్శిగా కడకుంట్ల నరేశ్, కోశాధికారిగా కట్ల నర్సయ్య, ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్, కుర్మా సుదర్శన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా దాసరి గంగాధర్, బొడగం అంజిరెడ్డి, బొమ్మకంటి నవీన్, సుధవేని మురళి, కొయ్యేడి మహిపాల్ రెడ్డి, పారిపెల్లి శివప్రసాద్ ఎన్నికయ్యారు. అనంతరం కార్యవర్గంతో లయన్స్ క్లబ్ సభ్యులు ప్రమాణ స్వీకారం చేయించారు.

కేంద్ర ప్రభుత్వ ప్రకటనపై హర్షం

జగిత్యాల, జూలై 13: జూన్ 25న రాజ్యాంగ హత్యదినంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటన చేయడంపై భారత సురక్ష సమితి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని భారత సురక్ష సమితి జిల్లా కార్యాలయంలో శనివారం వారు విలేకరులతో మాట్లాడారు. దేశంలో కాంగ్రెస్ పాలనలో ఎమర్జెన్సీ విధించిన జూన్ 25వ తేదీని 'రాజ్యాంగ హత్య దినం' గా ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయమని పేర్కొన్నారు. సమావేశంలో సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏసీఎస్ రాజు, నాయకులు పుప్పాల సత్యనారాయణ, కాశీనాథం, వేముల పోచమల్లు, మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్, నరేందుల శ్రీనివాస్, ఎడమల వెంకట్ రెడ్డి, గాదాసు భూమన్న, బాశెట్టి దుబ్బ రాజం, సంపత్ రావు, బోగ దేవన్న తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల: పులి వేషధారణలో భీమునిదుబ్బ కాలనీ యువకులు

ఆకట్టుకున్న పులి వేషధారణ

కోరుట్ల/మేడిపల్లి, జూలై 13: కోరుట్ల పట్టణంతో పాటు మేడిపల్లి, భీమారం మండలాల్లో మొహర్రం వేడుకల్లో భాగంగా చిన్నారులు, యువకులు పులి వేషధారణలో ఆకట్టుకున్నారు. ఆయా ప్రాంతాల్లో ప్రతిష్ఠించిన పీరీల వద్ద మొక్కులు చెల్లించుకున్నారు. జట్టుగా చేరి పులి వేషధారణలో నృత్యాలు చేయగా ప్రజలు ఆసక్తిగా తిలకించారు.

సత్యనారాయణను సన్మానిస్తున్న కళాశాల కరస్పాండెంట్, అధ్యాపకులు

విశ్రాంత ఉద్యోగికి సత్కారం

మెట్‌పల్లి, జూలై 13: హైదరాబాద్‌లో ఎన్‌పీసీఐఎల్‌లో సీనియర్ సైంటిఫిక్ అధికారిగా పని చేసి ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన మెట్‌పల్లి మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన ఇల్లెందుల సత్యనారాయణను స్థానిక జ్ఞానోదయ డిగ్రీ, పీజీ కళాశాల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్, డైరెక్టర్ బండారు కమలాకర్‌రావు, ప్రిన్సిపాల్ కేవీ సంతోష్, వైస్ ప్రిన్సిపాల్ రాజు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: 6th నవంబర్-కార్తీక మాసంలో కాశీ+12 క్షేత్రాలు. Ac Bus 20 స్లీపర్+20 సిట్టింగ్ 15 రోజులు. చార్‌ధాం 20th, సెప్టెంబర్ 3rd Ac. సంప్రదించండి: 9676637578.
NT-339536

PLOT FOR SALE

★YTDA Final Approved 92 Acres Mega Venture @ Bhuvanagiri Town Open Plots for Sale. Opp: Viver Hotel & Collectorate Building 100, 60, 40, 30 All CC Roads & Beautiful Parks, Avenue Plantation, Bank Loans AVL. 9949997199 / 9440415567 / 9866863131.
NT-327686

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571

కుక్కల దాడిలో దుడ్డె మృతి

పెగడపల్లి, జూలై 13: మండల కేంద్రంలో శనివారం కుక్కల దాడిలో నేదరి పోచయ్య అనే రైతుకు చెందిన దూడ్డె మృతి చెందింది. కాగా, గ్రామంలో కుక్కల బెడద తీవ్రంగా ఉందని, అధికారులు స్పందించి నివారణ చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

వైభవంగా త్రిశక్తి ఆలయ వార్షికోత్సవం

మారుతీనగర్, జూలై 13: పట్టణంలోని త్రిశక్తి ఆలయ తృతీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయ అధ్యక్షుడు ద్యావనపల్లి రాజారాం ఆధ్వర్యంలో వేదపండితుడు విధుమౌళి శర్మ నేతృత్వంలో శనివారం ప్రత్యేక పూజలు, హోమం, సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. మున్సిపల్ అధ్యక్షురాలు రాణవేని సుజాత-సత్యనారాయణ దంపతులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

బదిలీ అయిన ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలి



మాట్లాడుతున్న టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య

జగిత్యాల టౌన్, జూలై 13: బదిలీ అయిన ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య కోరారు. జిల్లా కేంద్రంలోని ఎల్ఎల్ గార్డెన్‌లో శనివారం టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ఆఫీసు బేరర్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ, బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేసి, జాయినింగ్ లెప్ట్ ఓవర్ పోస్టులు వెంటనే అర్హత గల ఉపాధ్యాయులతో భర్తీ చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తిరుకోవెల శ్యాంసుందర్, అంబటి భూమేశ్వర్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, కోశాధికారి మానుపాటి బన్నా, కార్యదర్శులు తులసీ, ఆగమయ్య, వైవీ ప్రసాద్, శ్రీధర్, మొలుగురి నరేశ్, కుటుంబ సంక్షేమ నిధి కన్వీనర్ కొండ్ర అనిల్‌కుమార్, బల్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జగన్నాథ స్వామి రథయాత్ర

రాయికల్, జూలై 13: రాయికల్ పట్టణంలో శనివారం ఇస్కాన్ ఆధ్వర్యంలో జగన్నాథ స్వామి రథయాత్రను ఘనంగా నిర్వహించారు. జగన్నాథ స్వామి రథయాత్రకు భక్తులు మంగళహారతులతో స్వాగతం పలికి, పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, రథయాత్ర కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

బాడీ బిల్డింగ్ అసోసియేషన్ కార్యవర్గం

జగిత్యాల రూరల్, జూలై 13: జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ సమావేశం శనివారం పట్టణంలోని విరూపాక్ష గార్డెన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అసోసియేషన్ చైర్మన్‌గా మంచాల కృష్ణ, అధ్యక్షుడిగా డాక్టర్ శైలేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా భీమయ్య, చిన్న గంగారాం, ప్రధాన కార్యదర్శిగా రామాంజనేయులు, జాయింట్ సెక్రటరీగా ఎస్ రమేశ్, శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా నరేశ్, శంషొద్దీన్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో బాడీ బిల్డింగ్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బాపురెడ్డి

కథలాపూర్, జూలై 13: మండల కేంద్రానికి చెందిన గడ్డం గంగారెడ్డి ఇటీవల మృతిచెందాడు. బాధిత కుటుంబసభ్యులను శనివారం మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి పరామర్శించారు. ఆయన వెంట నాయకులు నాగం భూమయ్య, వర్ధినేని నాగేశ్వర్‌రావు, కల్లెడ శంకర్, గడ్డం శేఖర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, మిట్లపెల్లి శ్రీనివాస్, మహేశ్, రమేశ్ తదితరులున్నారు.

కృష్ణ యాతీంద్ర రామానుజ జీయర్ కన్నుమూత

- 11 మంది జీయర్‌స్వాములో ఒకరు
- అంత్యక్రియలకు హాజరైన శిష్యులు, పూర్వాశ్రమ కుటుంబ సభ్యులు

త్రిదండి శ్రీకృష్ణ యాతీంద్ర రామానుజ జీయర్‌స్వామి(ఫైల్)

కమాన్‌చౌరస్తా, జూలై 13: నగరంలో స్థిర నివాసం ఏర్పరుచుకున్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా మెట్‌పల్లికి చెందిన పరమహంస పరివ్రాజాకాచార్యులు త్రిదండి శ్రీకృష్ణ యాతీంద్ర రామానుజ జీయర్‌స్వామి(89) అనారోగ్యంతో శుక్రవారం కన్నుమూశారు. దేశ వ్యాప్త విశిష్టాద్వైత జీయర్ స్వాములు 11 మందిలో ఆయన ఒకరు. పూర్వాశ్రమంలో ఆయన పేరు కల్వకుంట కృష్ణమాచార్యులు. తల్లిదండ్రులు కల్వకుంట ఆండాళమ్మ, వేదాంతాచార్యులు. ఆయనకు భార్య గోపాలారుక్మిణితో పాటు నలుగురు కుమారులు శ్రీమన్నారాయణాచార్యులు(ఆయుర్వేద వైద్యుడు), సింహాద్రి ఆచార్యులు(జ్యోతిషరంగం), జగన్నాథాచార్యులు(విశ్రాంత న్యాయవాది), రామకృష్ణ (ఎస్సారార్ కళాశాల ప్రిన్సిపాల్) ఉన్నారు. హిందీ, ఇంగ్లిష్, సంస్కృత భాషలతో పాటు జ్యోతిషంలో గొప్ప ప్రతిభ కలిగి పలు గ్రంథాలను రచించారు. యథార్థ మానవత్వం, రంగనాథ శతకం, కొండగట్టు ఆంజనేయస్వామి శతకం, ఆళ్వార్ వైభవం, నిత్య ధార్మిక సాహిత్య జీవితం పుస్తకాలను రచించారు. 2004లో కృష్ణమాచార్యులు సన్యాసాశ్రమం స్వీకరించారు. శ్రీవల్లిపుత్తూరు ఆండాల్ క్షేత్రానికి, తిరుమల అన్నప్రసాద వితరణకు, బదరీ క్షేత్ర యాత్రికుల హాస్పిటల్ నిర్మాణం కోసం విరాళాలను అందించారు. సుల్తానాబాద్ మండల నీరుకుళ్లలో రంగనాయక స్వామి వెలసిన మానేరు నది ఒడ్డున యతీశ్వర సంప్రదాయం ప్రకారం శ్రీకృష్ణ యాతీంద్ర రామానుజ జీయర్‌స్వామిని ఖననం చేశారు. ఆయన మృతికి చినజీయర్‌స్వామి, అహోబిల రామానుజ జీయర్‌స్వామి, దేవనాథ రామానుజ జీయర్‌స్వామి సంతాపం ప్రకటించారు. సాహితీవేత్తలు డాక్టర్ నలిమెల భాస్కర్, అన్నవరం దేవేందర్, గాజోజు నాగభూషణం, బూర్ల వెంకటేశం, బుర్ర మధుసూదన్‌రెడ్డి, నమిలకొండ రమణాచార్యులు, ఆర్టీసీ ఆర్ఎం సుచరిత, తదితరులు పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

బీడీ కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

మాట్లాడుతున్న బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకుడు రాములు

కోరుట్ల, జూలై 13: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో బీడీ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఏఐటీయూసీ బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు, కార్మిక సంఘం నేత బాలరాజు కోరారు. పట్టణంలోని సీ ప్రభాకర్ భవనంలో శనివారం నిర్వహించిన సంఘం రాష్ట్ర కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీడీ కార్మికులకు అనేక వాగ్దానాలు చేసినా ఇప్పటికీ అమలుకు నోచుకోలేదన్నారు. సమావేశంలో నాయకులు బోగ గోవర్ధన్, ముక్రం, మౌలానా, కడారి రాములు, కొక్కుల శాంత, అనసూయ, రంగారెడ్డి, లక్ష్మణ్, వేణు, భానుప్రసాద్, దేవదాసు, ఎన్నం రాధ, గోదావరి తదితరులు పాల్గొన్నారు.

వానరానికి అంత్యక్రియలు

మెట్‌పల్లి రూరల్, జూలై 13: మెట్‌పల్లి మండలం కొండ్రికర్ల గ్రామంలో విద్యుదాఘాతంతో మృతిచెందిన వానరానికి గ్రామస్తులు అంత్యక్రియలు నిర్వహించారు. వివరాల్లోకి వెళ్తే.. గ్రామంలోని హనుమాన్ ఆలయ సమీపంలో గల ఓ భవనంపైకి శనివారం సాయంత్రం కోతుల గుంపు వచ్చింది. భవనం పక్కనే గల విద్యుత్ స్తంభానికి ఉన్న తీగలకు ఓ వానరం తాకడంతో షాక్ వచ్చి మృతిచెందింది. గ్రామస్తులు గడ్డం రాజిరెడ్డి, నారాయణగౌడ్, లింబయ్య, ఆకుల నవీన్ వానరానికి అంత్యక్రియలు చేశారు.

గోరింటాకు వేడుకలు

సారంగాపూర్, జూలై 13: రేచపల్లిలోని బెన్‌హిన్ కాన్సెప్ట్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో శనివారం ఆషాఢ మాసం సందర్భంగా గోరింటాకు వేడుకలు నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు చేతులకు మైదాకు పెట్టుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సోమోల్, ఉపాధ్యాయులు స్నేహల్, భాగ్యలక్ష్మి, స్వరూపారాణి, వనిత, సునీత, సుదీన, వసంత, రమ్య, సహజ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బోనాల సంబురాలు

జగిత్యాల రూరల్, జూలై 13: జగిత్యాల రూరల్ మండలం మొరపెల్లిలోని శ్రీవిద్య పాఠశాలలో శనివారం బోనాల వేడుకలు నిర్వహించారు. చిన్నారులు సాంప్రదాయ దుస్తులు ధరించి బోనాలు ఎత్తుకున్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ వెంకటరమణ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బీర్‌పూర్‌లో తుపాకీ కలకలం

సారంగాపూర్, జూలై 13: బీర్‌పూర్ గ్రామ శివారులో శనివారం ఓ యువకుడు బొమ్మ తుపాకీతో తిరుగుతుండగా పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. స్టేషన్‌కు తరలించి విచారించారు. తాను యూట్యూబ్ వీడియోల కోసం డమ్మి తుపాకీ తెప్పించుకున్నానని, ఇది ఫొటో షూట్ కోసం తీసుకెళ్తున్నట్లు చెప్పాడు. కాగా, ఈ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ చేపడుతున్నట్లు ఎస్ఐ కుమార స్వామి తెలిపారు.

డీఎస్పీ విచారణ

సారంగాపూర్, జూలై 13: మంచిర్యాల జిల్లా జన్నారం మండలం మొర్రిగూడ గ్రామానికి చెందిన కామెర రాజేశ్వర్‌ను బీర్‌పూర్ మండలం కొల్వాయి గ్రామానికి చెందిన గంగాధర్‌తో పాటు కుటుంబ సభ్యులు కులం పేరుతో దూషించారని ఈనెల 9న పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. ఈ కేసు విషయంలో శనివారం డీఎస్పీ రఘుచందర్ కొల్వాయి గ్రామంలో విచారణ చేపట్టి, వివరాలు తెలుసుకున్నారు. ఆయన వెంట జగిత్యాల రూరల్ సీఐ కృష్ణారెడ్డి, ఎస్ఐ కుమార స్వామి, సిబ్బంది ఉన్నారు.

స్వగ్రామానికి వలసజీవి మృతదేహం

జగిత్యాల రూరల్, జూలై 13: మండలంలోని హబ్సీపూర్‌కు చెందిన వంగ సురేశ్(38) గుండెపోటుతో ఇరాక్‌లో మృతి చెందగా మృతదేహం శనివారం స్వగ్రామం చేరుకుంది. దీంతో కుటుంబసభ్యుల రోదనలు మిన్నంటాయి. సురేశ్‌కు భార్య వసంత, ఇద్దరు కుమారులు ఉన్నారు.

పిచ్చిమొక్కలతో నిండిన మురుగు కాలువ

పడకేసిన పారిశుధ్యం

కొడిమ్యాల మండల కేంద్రంలో పారిశుధ్యం పడకేసింది. మురుగు కాలువలు, వీధుల్లో చెత్తాచెదారం పేరుకుపోయిన దోమలు, ఈగలు వృద్ధి చెందుతున్నాయి. 11వ వార్డులోని పోలీస్ స్టేషన్ నుంచి ప్రభుత్వ దవాఖానకు వెళ్లే దారిలో మురుగు కాలువకు ఇరువైపులా పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం పేరుకుపోయింది. మురుగు కాలువను శుభ్రం చేయించాలని పంచాయతీ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి మురుగు కాలువను శుభ్రం చేయించి, పిచ్చి మొక్కలను తొలగించాలని కాలనీవాసులు కోరుతున్నారు. -కొడిమ్యాల, జూలై 13

గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్, పోలీసుల దాడి

రాయికల్, జూలై 13: మండలంలోని రాజనగరం తండా, ధర్మాజీపేట, గాంధీ తండాల్లో నాటుసారా తయారీ స్థావరాలపై ఎక్సైజ్, పోలీసులు శనివారం దాడులు నిర్వహించారు. నాటుసారా తయారీకి ఉపయోగించే 200 లీటర్ల బెల్లం పానకం, ఇతర సామగ్రిని ధ్వంసం చేశారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సీఐ సర్వేశ్వర్, జిల్లా టాస్క్‌ఫోర్స్ సీఐ రాజమౌళి, ఎస్ఐ స్వప్న, రాయికల్ ఎస్ఐ అశోక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

కోరుట్ల, జూలై 13: పట్టణానికి చెందిన వస్త్ర వ్యాపారి గజెల్లి లక్ష్మయ్య, అంబేద్కర్ సంఘం నాయకుడు పొట్ట మురళి ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు శనివారం పరామర్శించారు. ఆయన వెంట కౌన్సిలర్లు నాగభూషణం, శ్రీనివాస్, ముల్క ప్రసాద్, ప్రసాద్, రాజ రెడ్డి, నర్సయ్య, లక్ష్మీనారాయణ, తదితరులున్నారు.

ఎమ